ప్రజాశక్తి
సోమవారం 2 జనవరి 2023 5
శ్రీ సత్యసాయి

వార్షిక లక్ష్యం 86.7 శాతం సాధించాం

- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు
- 15 ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించాం
- అనంతపురం డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శివరాం ప్రసాద్

డిటిసి శివరాంప్రసాద్

2022-23 వార్షిక ఆర్థిక లక్ష్యాల్లో 86.7 శాతం లక్ష్యాన్ని ఇప్పటి వరకు సాధించాం. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం. అని రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ శివరాం ప్రసాద్ పేర్కొన్నారు. 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రవాణ శాఖ ఆధ్వర్యంలో చేపడుతన్న కార్యక్రమాల గురించి ఆయన తెలియజేశారు.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్ర : ఈ ఏడాదిలో శాఖ పరిధిలో జరిగిన పురోగతి ఏమిటి.?

డిటిసి : ఈ ఏడాది వార్షిక ఆర్థిక లక్ష్యం 2022-23 ఆర్థిక సంవత్సరానికగానూ రూ.206.42 కోట్లు కాగా ప్రస్తుతం డిసెంబరు ఆఖరు వరకు రూ.139.98 కోట్లు ఆర్థిక లక్ష్యం చేరుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు రూ.121.38 కోట్లు సాధించాం. మొత్తంగా 86.7 శాతం పురోగతి సాధించాం. ఇందులో త్రైమాసిక పన్నుల రూపంలో 29.16 కోట్లు, రిజిస్ట్రేషన్లు చెల్లించే పన్నుల రూపంలో రూ.66.07 కోట్లు, ఫీజుల రూపంలో రూ.7.98 కోట్లు, జరిమానాల రూపంలో రూ.16.52 కోట్లు, యూజర్ ఛార్జీల కింద రూ.1.62 కోట్లు ఆదాయం సమకూరింది.

ప్ర : రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. వీటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.?

డిటిసి : రోడ్డు ప్రమాదాల జరగడానికి గల కారణాలను రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాల్లో అనుబంధ శాఖలన్నింటితోనూ కలిపి ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. జిల్లా పరిధిలో మొత్తం 15 ప్రాంతాలు బ్లాక్ స్పాట్స్‌గా ఉన్నట్టు గుర్తించాం. ఎక్కువ ప్రమాదకరంగానున్న ఈ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు రోడ్డు నిర్మాణంలో చేపట్టాల్సిన మార్పులపైనా తగిన సూచనలు చేశాం. వాటిని ఆ రోడ్డు నిర్వహించే ఇంజినీరింగ్ విభాగాలు మార్పులు చేపట్టే అవకాశాలున్నాయి. ప్రధానంగా అనంతపురం నగర శివారులోని పంగల్‌రోడ్డు, రాప్తాడు వద్ద చెన్నై హైవే, బెంగళూరు హైవేను కలిపే రహదారి, తపోవనం వద్ద జాతీయ రహదారి 44లో మార్పులు చేయాల్సి ఉంది.

ప్ర : ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు ఏమైనా నిర్వహిస్తున్నారా ?

డిటిసి :అవును నిర్వహిస్తున్నాం. 2021లో కోవిడ్ సమయంలో తక్కువగా నిర్వహించాం. 2022 మాత్రం ఆరు ప్రాంతాల్లో ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. ప్రమాదాలు జరిగిన వెంటనే అందుకుగల కారణాలను తెలుసుకుంటున్నాం. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం అనుబంధ శాఖలన్ని పరిశీలించి నివేదికను అందివ్వాల్సి ఉంటుంది. ఈ నివేదికల ఆధారంగా ప్రమాదానికి కారణాలను తెలుసుకుని, వాటి నివారణకు చర్యలు తీసుకునేందుకు కూడా వీలుంటుంది.

ప్ర :పట్టణాలు, నగరాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. వీటి నిర్వహణపై ట్రాఫిక్ సెఫ్టీ కమిటీల్లో చర్చిస్తున్నారా ?

డిటిసి : చాలా వరకు చర్చకు వస్తున్నాయి. అయితే వాటిని అమలు చేయడం, ఇబ్బంది కలుగకుండా చేయడం వివిధ శాఖల పరిధిలో ఉంటుంది. నిర్మాణ సంబంధమైనవి అయితే స్థానిక సంస్థల్లోని ఇంజినీరింగ్ విభాగాలు చేపట్టాలి. వాటి నిర్వహణ పోలీసు శాఖ చేపడుతుంది. అక్కడ మా పాత్ర తక్కువగానే ఉంటుంది. గమనించిన అంశాలను ట్రాఫిక్ సెఫ్టీ కమిటీలో ప్రస్తావన చేయగలం. సమస్యను వారి దృష్టికి తీసుకెళుతాం.

పుట్టపర్తి కలెక్టరేట్‌లో అధికారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

అనంతపురంలో కలెక్టర్ నాగలక్ష్మికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప

నూతనోత్సాహం..!

ఉమ్మడి జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు. శనివారం అర్ధరాత్రి 2022కి టాటా చెప్పి, 2023కు స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుసుకున్నారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి తోటి మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, రాజకీయ పార్టీ నాయకుల నివాసాలు సందర్శకులతో కిటకిటలాడాయి. తమ అభిమాన నాయకునికి శుభాకాంక్షలు చెప్పేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. అధికారులు కూడా వారి ఉన్నత శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయాలు అధికారులు, ప్రజలు, సందర్శకులతో కిక్కిరిసింది.

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు
- ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద సందడి
- ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం

గడిచిన రెండేళ్లుగా కోవిడ్ భయాలు, ఆంక్షల నడుమ సాగిన నూతన సంవత్సర వేడుకలు ఈ సంవత్సరం జోరుగా సాగాయి. కొత్త భయాలున్నప్పటికీ ఆ ప్రభావాలేవి కనిపించకపోవడంతో కొంత ఉత్సహపూరిత వాతావరణంలోనూ కొత్త సంవత్సర వేడుకలు జరిగాయి. ఆదివారం ఉదయం నుంచే నాయకుల ఇళ్ల వద్ద ఆయా పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులుదీరారు. దీంతో వారి ఇళ్ల వద్ద సందడి నెలకొంది. అనంతపురం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం ప్రాంతం మాత్రం ఈసారి బోసిపోయి కనిపించింది. గతంలో ఎప్పుడూ క్యాంపు కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే పుర ప్రముఖులందరికీ అవకాశం కల్పించేవారు. దీంతో నాయకులు, అధికారులు కూడా కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద భారీగా జనాలు గుమికూడి కనిపించేవారు. అదే సందర్భంగా పక్కనేవున్న జాయింట్ కలెక్టర్, ఇతర జిల్లా అధికారుల ఇళ్ల వద్ద కూడా సందడి కనిపించేది. కాని ఈసారి అందుకు భిన్నంగా కలెక్టర్ రెవెన్యూ కార్యాలయంలోనే కలిసేందుకు అవకాశం కల్పించారు. శుభాకాంక్షలు తెలిపే వారు అక్కడికే వెళ్లి కలిశారు. మంత్రి ఉషచరణ్ శ్రీ కళ్యాణదుర్గంలోనే నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఇచ్చే పింఛన్ కార్యక్రమంలో బ్రహ్మసముద్రంలో పాల్గొన్నారు. ఇక పుట్టపర్తి కలెక్టరేట్‌లో కలెక్టర్ బసంత్‌కుమార్ నూతన వేడుకల్లో పాల్గొన్నారు. కలెక్టర్ ముందుస్తుగా బొకేలు, స్వీట్ బాక్సులు తేవొద్దని తెలపడంతో అధికారులు మొక్కలను తీసుకుని వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అందరు ఎమ్మెల్యేల నివాసాల వద్ద వారి అభిమానుల కోలాహలం కన్పించింది.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ ఫక్కీరప్ప, చిత్రంలో ప్రజాశక్తి సిబ్బంది

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ మొహ్మద్ ఇక్బాల్

ఖాద్రీశుని సన్నిధిలో. ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కదిరి టౌన్

శ్రీ ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఏర్పాట్లును ఆలయక అధికారులు, కమిటీ సభ్యులు పూర్తి చేశారు. వైకుంఠ ద్వారంలో సోమవారం తెల్లవారుజామున 3.00 గంటల నుంచి శ్రీవారి దర్శనం ప్రారంభం అవుతుందని ఆలయ ఈవో తెలిపారు. ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. స్త్రీ, పురుషులకు ప్రత్యేకంగా క్యూలెన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గోపురం, ఆలయంను ఇప్పటికే విద్యుత్ దీపాలతో అలకరించారు.

రవాణా సేవల్లో ముందుండాలి

ప్రజాశక్తి-కదిరి టౌన్

రవాణా సేవలను అందించడంలో సత్యసాయి జిల్లాల్లో అన్ని డిపోల కన్నా కదిరి ఆర్టీసీ డిపో ఉద్యోగులు ముందుండి డిపోను లాభాల బాటలో నడిపించాలని కదిరి డిఎం బి.మైనోద్దీన్ కోరారు. ఆదివారం నాడు గ్యారేజీలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. ప్రయాణికులతో మర్యాద, సమయపాలన బస్సులు ఫెయిల్యూర్స్ లేకుండా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు హరిమోహన్, రామక్రిష్ణ, హరిత, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ నాయకులు బైరిశెట్టి, రామక్రిష్ణ, బేగ్, పులి శ్రీనివాసులు, ఎన్‌వి.రమణ, ప్రభాకర్ రెడ్డి, ఓబులేసు, ఉత్తన్న, డిఎల్.నారాయణ, అజీజ్, జీవ్లా నాయక్, నాగప్ప, గంగన్న, రవీంద్ర, లీడర్ భాస్కర్, మల్లికార్జున, నారాయణస్వామి పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన డా॥శ్రీనివాస్‌మూర్తి

ప్రజాశక్తి-రొళ్ల

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం రొళ్లకు చెందిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఆదివారం కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న డా॥శ్రీనివాస్‌మూర్తి

పరాయి పాలనను సాగనంపుదాం..

పాత్రికేయులకు నిత్యావసరాలను అందిస్తున్న నవీన్ నిశ్చల్

- నేను లోకల్... ఫుల్ టైం పొలిటీషియన్..
- అధికారం లేకుంటే వారిది అడ్రస్ ఉండదు
- ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్

ప్రజాశక్తి-హిందూపురం

2023వ సంవత్సరం నుంచి హిందూపురం నియోజకవర్గంలో పరాయి పాలనకు స్వస్తి పలుకుదామని ఏపీ ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్ నిశ్చల్ పేర్కొన్నారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా ఆయన కార్యాలయ ఆవరణంలో పాత్రికేయులు, పార్టీ కార్యకర్తలకు దుస్తులు, తిరుపతి లడ్డు, కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను ఎప్పుడూ నమ్ముకున్న కార్యకర్తల కోసమే పని చేస్తానని చెప్పారు. అధికారం ఉన్నా, లేకున్నా కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. కష్టపడి పంట మనం పండిస్తే, దాన్ని వేరే వ్యక్తులు తింటున్నారని చెప్పారు. నూతన సంవత్సరం నుంచి పరాయి పాలకు స్వస్తి పలుకుదాం అన్నారు. స్థానికులు ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా వైసీపీ జెండా ఎగరవేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. కొంత మంది పార్టీలోకి వలస వచ్చి రాజ్యం ఏలుతున్నారని, వారందరూ 2024లో పార్టీ అధికారంలోకి రాకుంటే ఏ ఒక్కరూ పార్టీలో ఉండరన్నారు. అధికారం కోసం పార్టీలు మారే వారికి అందలం ఎక్కించారన్నారు. పార్టీ అభివృద్ధి కోసం, నమ్మకున్న కార్యకర్తల కోసం, ప్రజా సమస్యల కోసం కష్టపడి పని చేసి, జైళ్లకు వెళ్లిన వారికి ప్రస్తుతం తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏమైనప్పటికి పార్టీలో ఉండి తనని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ అండగా ఉండి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి పాలనతో ప్రజలకు విసుగు

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి-కొత్తచెరువు

గత నాలుగేళ్లుగా వైసిపి పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, ఈ నేపథ్యంలో 2024లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తప్పక విజయం సాధిస్తుందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం దినోత్సవం సందర్భంగా ఆయన కొత్తచెరువుకు ఆదివారం విచ్చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. బుక్కపట్నం రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలు విసుకు చెందారన్నారు. ఏదో రూపంలో భారాలను మోపుతున్న ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. గతంలో తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా పుట్టపర్తి నియోజకవర్గ అభివద్ధికి కషి చేశానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేసి టిడిపిని గెలిపించాలని కోరారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచి వెంకటరమణప్ప, మాణిక్యం బాబా, నాయకులు నాగేందర్, ప్రసాద్, గాజుల చంద్రమోహన్, బండ్లపల్లి రాజు, ఆలకుంట శ్రీనివాసులు, సైకిల్ షాప్ బాబా, ఇదయ్‌తుల్లా, లక్ష్మీనారాయణ, బాలు, సయ్యద్, రామచంద్ర, సూర్యనారాయణ, కిష్టప్ప, శివ పాల్గొన్నారు.

అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న పల్లె రఘునాథరెడ్డి

అందరికీ అండగా జగన్ సర్కారు

ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్

ప్రజాశక్తి-హిందూపురం

అవ్వా, తాతలు, బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉందని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. ఆదివారం పురపాలక సంఘం పరదిలోని 23వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజతో కలిసి పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదల జీవితాల్లో వెలుగు నింపడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గతంలో 20 రోజుల వరకు పింఛన్ల పంపిణీ జరిగేదని, ఇప్పుడు ఒక రోజులోనే 95 శాతం పంపిణీ చేస్తున్నామన్నారు. గతంలో జన్మభూమి కమిటీ చెప్పిన వారికే పింఛను వచ్చేదని ఇప్పుడు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో కొత్త పింఛన్లకు అర్హులను గుర్తించే పద్ధతే ఉండేది కాదన్నారు. లంచాలు ఇచ్చే వారికే పింఛన్లు ఇచ్చేవారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక అవ్వాతాతలతో పాటు, దివ్యాంగులు ప్రతి ఒక్కరికీ పింఛన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నవరత్నాల కార్యక్రమాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మారుతీరెడ్డి, అయూబ్, నాయకులు బసిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కందికుంట ఇంట అభిమానుల సందడి

ప్రజాశక్తి-కదిరి టౌన్

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ జన్మదినం సందర్భంగా కదిరి పట్టణంలోని ఆయన నివాసం వద్ద అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఆదివారం నాడు సందడి నెలకొంది. శనివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలోనే పట్టణంలో బాణసంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఆదివారం నూతన సంవత్సరం, కందికుంట జన్మదినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. పలుచోట్ల కందికుంట అభిమానులు కేకులు కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదల పక్షపాతిగా కందికుంట వెంకటప్రసాద్ పని చేస్తున్నారన్నారు. కందికుంట సైతం ఆయన నివాసం వద్దకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పుట్టిన రోజుసందర్భంగా చిన్నారితో కలిసి కేక్ కట్ చేస్తున్న కందికుంట

విరాళం అందిస్తున్న దాతలు

అన్నదాన భవన నిర్మాణం కోసం విరాళం

లేపాక్షి : మండల కేంద్రంలో అన్నదాన సత్రం నిర్మాణం కోసం లేపాక్షి గ్రామానికి చెందిన మల్లన్నగారి వెంకటరమణప్ప జ్ఞాపకార్థం ఆయన భార్య లక్ష్మమ్మ, కుమారులు ఆనందకుమార్, గంగాధర్‌లు రూ.20,116 విరాళం అందచేశారు. అన్నదాన సత్రం నిర్మాణం కోసం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విరాళం అందించిన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్మాణ కమిటీ సభ్యులు ఆంజనరెడ్డి, రామాంజనేయులు, రవీంద్ర, సుబ్రమణ్యం, రాముస్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శంకరనారాయణకు శుభాకాంక్షలు

పెనుకొండ : వైసిపి జిల్లా అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ జన్మదినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆయన క్యాంప్ కార్యాలయం వద్ద సందడి నెలకొంది. శంకర నారాయణకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి పార్టీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో విచ్చేశారు. ఏజిపిఎం భాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు, ఎంపీపీ గీతారామ్మోహన్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కష్ణారెడ్డి, మండల కన్వీనర్ బాబు, టౌన్ కన్వీనర్ నరసింహ, నగరపంచాయితీ ఛైర్మన్ ఫరూక్, వైస్ ఛైర్మన్ సునీల్, శంకర్‌రెడ్డితో పాటు కౌన్సిలర్‌లు, నాయకులు శంకర నారాయణను కలిసి జన్మదినోత్సవం, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రైతు సమస్యలపై నిరంతర పోరాటం

లేపాక్షి : రైతు సమస్యలపై నిరంతర పోరాటాలు చేయనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం నేతలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హిందూపురం, చిలమత్తూరు, లేపాక్షి మూడు మండలాలకు చెందిన ఆ సంఘం నాయకులు, రైతులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు సమస్యలపై గ్రామ స్థాయి నుంచి పోరాటాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని చెప్పారు. వీటిని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రభుత్వాలపై ఒత్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా రైతుసంఘం జిల్లా కార్యదర్శి జెవి.రమణ, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోవింద్‌రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి చలపతి, చిలుమత్తూరు సిపిఐ సహాయ కార్యదర్శి బాలచంద్ర పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

ఓబుళదేవరచెరువు : పెంచిన పింఛన్లను మండల వ్యాప్తంగా వైసిపి ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు. వైసిపి మండల కన్వీనర్ కోళ్ల కష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి తుమ్మల పర్వీన్ భాను, షామీర్ బాషా, బాబా, సర్పంచి గోవిందు, వెంకటరమణ, సాజియా మజీద్, జానీ, బాషా, రైతుసంఘం నాయకులు మలక అశ్వర్థరెడ్డి, ఎద్దుల అశ్వర్థరెడ్డి, ఎంపిటీసీ గంగులపప్ప తదితరులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలో వద్ధాప్య, వితంతు, వికలాంగ తదితర సామాజిక పింఛన్లను ఆదివారం పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 6,286 లబ్ధిదారులు ఉండగా 4,518 మందికి వాలంటీర్ల ద్వారా పింఛను మొత్తాన్ని అందించారు. ఆసుపత్రిలోనూ, ఉపాధి పనుల వద్ద, పొలాల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

వేడుకగా అయ్యప్ప గ్రామోత్సవం

ఓబుళదేవరచెరువు: మండలంలోని తిప్పేపల్లి పంచాయతీ జర్రికుంట్లపల్లి గ్రామంలో శ్రీ మణికంఠ అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని ఆదివారం నాడు వేడుకగా నిర్వహించారు. గ్రామ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రమోత్సవాన్ని ప్రారంభించారు. ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులునాయుడు అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ మాలధారణ భక్తుల సమక్షంలో కర్పూర నీరాజనాలు సమర్పించారు. వివిధ రకాల పుష్పలతో ప్రత్యేకంగా అలంకరణ చేసిన అయ్యప్పస్వామి విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో ఊరేచగించారు. గ్రామోత్సవం సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మట్టి తరలింపుదారులపై చర్యలు తీసుకోండి

ఓబుళదేవరచెరువు : మండల పరిధిలోని ఇనగలూరు గ్రామపంచాయతీ 267 సర్వేనెంబర్‌లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గం కార్యదర్శి ఆంజనేయులు ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. దాదాపు 1000 ఎకరాల ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ మాఫియా ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా మట్టని తరలిస్తున్నారన్నారు. అధికార యంత్రాంగం దీనిపై స్పందించకుండా మిన్నకుండిపోవడం సరికాదన్నారు. అధికారులు రియల్ ఎస్టేట్ మాఫియాతో కుమ్మక్కు అవడం వల్లే వారు పట్టీపట్టనట్లు ఉన్నారనే విమర్శలు ఉన్నాయన్నారు. దీనిపై అధికారులు స్పందించి వెంటనే అక్రమ మట్టి తరలింపు దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఇంట కోలాహలం

ప్రజాశక్తి-కదిరి టౌన్

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తాల హరిప్రసాద్ ఇంటి వద్ద ఆదివారం నాడు అభిమానుల కోలాహలం నెలకొంది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా బత్తల శ్రీ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తన నివాసం వద్ద వందలాదిగా విచ్చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, సాలువాతో సత్కరించారు. వైసిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ప్రభుత్వ పబ్లిక్ కమిషన్ మెంబర్, వైసిపి సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బత్తల హరిప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తోందన్నారు. ప్రజలందరికీ సంక్షేమయ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర లీగల్ అడ్వైజర్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బహుద్దీన్, కుమ్మరవాండ్ల పల్లి మాజీ సర్పంచి బత్తల వెంకట రమణ, కదిరి రూరల్ వైస్ ఎంపిపి బత్తల ఆదినారాయణ, బీసీ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు సంపంగి గోవర్ధన్, బీసీ నాయకులు నాగమల్లు, మిట్ర్టీ ఆంజనేయులు, రమణ, వాల్మీకి అంజి, మైనార్టీ నాయకులు కెఎస్.షబ్బీర్, గౌస్‌బాషా, ఖితాబ్, గఫార్, జిలాన్, బాబజాన్, గంగా రఘు, పాశం భాస్కర్, కొమ్ము భాస్కర్, సివి.కష్ణమూర్తి, విజయరాఘవరెడ్డి, గణేష్, పట్నం శామీర్, ముభారక్, పవన్, బహబూబ్ బాషా, అఖిల్‌తో పాటు బత్తల యువసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ బత్తల హరిప్రసాద్‌కు శుభాకాంక్షలు చెబుతున్న అభిమానులు

పేదలకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పివి.సిద్ధారెడ్డి

ప్రజాశక్తి-కదిరి టౌన్

వృద్ధులు, వితంతువులు, వికాలాంగులకు పింఛన్ మొత్తాన్ని పెంచి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే డా॥పివి.సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా మంజూరైన కొత్త పింఛన్లను లబ్ధిదారులకు ఆదివారం నాడు కదిరి కౌన్సిల్ హాల్‌లో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్ మొత్తాన్ని పెంచారన్నారు. కదిరి మున్సిపాలిటీ పరిధిలోని 290కి పైచీలుకు నూతన పింఛన్లను ఈ నెల నుంచి మంజూరు చేసినట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నెలకు రూ.2750 పింఛన్ అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అర్హులందరికీ పింఛన్లను మంజూరు చేస్తామని చెప్పారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు కూడా కేవలం రూ.1000 మాత్రమే పింఛన్ ఇచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పింఛన్ మొత్తాన్ని రూ.2250కు పెంచారన్నారు. ప్రస్తుతం దానిని రూ.2,750కు పెంచారన్నారు. లబ్ధిదారుల సంఖ్యను కూడా పెంచుతూ పోతున్నట్లు చెప్పారు. కులం, మతం. పార్టీ చూడకుండా అర్హులందరికీ పింఛన్లను అందిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలపై ప్రతిపక్ష టిడిపి కావాలనే బురదజల్లే విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారి మాటలను ప్రజలను నమ్మాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు రాజశేఖర్ రెడ్డి, పిచ్చిలి శంకర, కౌన్సిలర్లు ఎంఎస్.ఫయాజ్, ఖాసీం, రాంప్రసాద్, జిలాన్, నౌషాద్, ఆవులస్వామి, ఇలాహి, బొబ్బిలి రవి, షాను, దాదాపీర్, కో ఆప్షన్ అమీర్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలకు తరలిన సిఐటియు నాయకులు

ప్రజాశక్తి -పెనుకొండ

భీమవరంలో జరిగే 14వ సిఐటియు రాష్ట్ర మహాసభల్లో పాల్గొనేందుకు పెనుకొండ రైల్వే స్టేషన్ నుంచి సత్యసాయి జిల్లా సిఐటియు నాయకులు ఆదివారం వెళ్లారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసు లు, ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్, జిల్లా కార్యదర్శులు రమేష్, లక్ష్మీనారాయణ, బాబా, సాంబ, జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్, నరసింహులు, దిల్షాద్, శ్రీదేవి, సౌభాగ్య, రఫీ, నారాయణ నాయకులు వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై మహాసభలో భవిష్యత్తు కర్తవ్యాలు చర్చించబోతున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

రాష్ట్ర మహాసభలకు వెళ్తున్న సత్యసాయి జిల్లా సిఐటియు నాయకులు

నేరాలు ఘోరాలు

చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండలంలోని కట్టకిందపల్లి చెరువులో ఆదివారం ఉదయం ఓ మహిళ మతదేహం లభ్యమైనట్లు ఎస్ఎస్ ఐటివి.శ్రీహర్ష తెలిపారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... కదిరి మండలం కోటన్నగారిపల్లి గ్రామానికి చెందిన గౌడుచెరువు నారాయణరెడ్డి భార్య వెంకటరమణమ్మ(53) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈమె గతేడాది డిసెంబర్ 29వ తేదీన అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యం చేయించేందుకు తీసుకెళ్లారు. అక్కడ భోజనం సమయం నుంచి ఆమె కన్పించకుండా పోయింది. దీంతో కుటుంబ సభ్యులు అదే రోజు అనంతపురం టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం బత్తలపల్లి మండలం కట్టకిందపల్లి చెరువులో ఓ మృతదేహం ఉన్నట్లు గ్రామస్తులు సమాచారం ఇచ్చారు. పోలీసుల వెళ్లి పరిశీలించగా మృతురాలు వెంకటరమణమ్మగా గుర్తించారు. అనారోగ్య సమస్యలు, సంతానం లేకపోవడం, భర్త దూరమవ్వడంతో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

రాయదుర్గంలో యువకుడు..

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం పట్టణంలోని కణేకల్ రోడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన నివాసం ఉండే శ్రీనివాస రెసిడెన్సీ (లాడ్జి) యజమాని కుమారుడు అరవింద్ (22) ఆదివారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అరవింద్ డిగ్రీ చదువుతున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియడంలేదు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నక్కలదొడ్డి కొట్టాల వద్ద ఆటో బోల్తా ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

గుంతకల్లు రూరల్ మండల పరిధిలోని నక్కలదొడ్డి కొట్టాల గ్రామం సమీపంలో ఆదివారం ఆటో బోల్తాపడిన సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల మేరకు..గుంతకల్ సమీపంలో కట్టెలు కొట్టడానికి కూలికి వెళ్లిన నలుగురు సాయంకాలం ఆటోలో తిరుగు ప్రయాణం అయ్యారు. ఎన్.కొట్టాల గ్రామ సమీపంలోని మలుపు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో షేక్ ఖాశీంవలి తలకు, సయ్యద్ ఉస్మాన్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానిక రైతులు క్షతగాత్రులను మరో ఆటోలో గుంతకల్లు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఖాశీంవలి, ఉస్మాన్ పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు. గుంతకల్లు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐదు రోజుల్లో ఐదు ఆటో ప్రమాదాలు

గుంతకల్లు రూరల్ మండలంలో రోజురోజుకూ ఆటో ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. గత ఐదు రోజులల్లోనే ఐదు ఆటో ప్రమాదాలు జరుగగా నలుగురు మృత్యువాత పడ్డారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గుత్తి మండలం కాసేపల్లి దగ్గర వైటీ చెరువు గ్రామానికి చెందిన రైతు కూలీలు వస్తున్న ఆటో ప్రమాదానికి గురై ఇద్దరు మరణించగా 16 మందికి గాయాలయ్యాయి. అయ్యవారిపల్లి దగ్గర జరిగిన మరో ఆటో ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయి. కొంగనపల్లి వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. గుంతకల్లు పట్టణ శివారులోని అయ్యప్పస్వామి గుడి వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ఒకరు మరణించారు. ఆదివారం నక్కలదొడ్డి కొట్టాల వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. అయితే జరిగిన ఐదు ప్రమాదాల్లో మూడింటిలో రైతు కూలీలే ఉండడం గమనార్హం.

అంబరాన్నంటిన 'నూతన' సంబరం

జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. పెద్ద ఎత్తున ప్రజలు కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఇక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకుల ఇళ్లు వారి అభిమానులతో కిక్కిరిశాయి. అభిమాన నేతల ఇళ్ల వద్ద భారీ కేకలుకట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వ కార్యలయాల్లో సైతం నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడకలు చేసుకున్నారు.

కలెక్టరేట్లో నిరాడంబరంగా సంబరాలు

పుట్టపర్తి అర్బన్ : నూతన సంవత్సర వేడుకల్లో అధికారులు, ప్రజలు, రాజకీయ నాయకులు సందడి నెలకొంది. ఆదివారం నాడు శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో నాయకులు, అధికారులు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే అందరినీ పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పార్టీ నాయకులు, అభిమానులు పూలమాలలతో ముంచెత్తి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది అంతా ప్రజలకు మంచి జరగాలని పల్లె ఆకాంక్షించారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్‌ను పలువురు నాయకులు, అధికారులు, అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్లో కలెక్టర్ బసంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ చేతన్‌ను జిల్లా ఆర్డీవోలు, తహాశీల్దాల్దార్లు ఇతర అధికారులు కలిసి మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ను పలువురు పోలీస్ అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి రాకేష్‌ను న్యాయవాదులు కలసి ఆయన చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

కొత్తచెరువు : నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం ఉదయం అధికారులు వారి కార్యాలయాల్లో కేకులు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి. కలెక్టర్ బసంత్‌కుమార్, ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్‌ను మండల అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ రామాంజనేయరెడ్డి, ఎంపీడీవో సిద్దారెడ్డి, సిఐ జయనాయక్, ఎస్ఐ లింగన్న, ఎంపిపి గాయత్రి, రెడ్డప్ప రెడ్డి, సర్పంచి రాధా నాగరాజు, వైసీపీ నాయకుడు వాల్మీకి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి పలువురి శుభాకాంక్షలు

కదిరి టౌన్ : పట్టణంలోని ఎమ్మెల్యే పివి.సిద్ధారెడ్డి నివాసానికి పలువురు అధికారులు, వైసిపి నాయకులు చేరుకుని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కదిరి రూరల్ మండలం మల్లయ్యగారిపల్లికి చెందిన ప్రభాకర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఎమ్మెల్యే అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పెనుకొండ ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పెనుకొండ : పట్టణంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథికి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌లు కట్ చేసి, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు, జిల్లా అధికార ప్రతినిధి రఘువీర చౌదరి, నియోజకవర్గం కమిటీల అధ్యక్షులు చిన్నప్పయ్య, ఉపాధ్యక్షులు రామలింగ, మండల కన్వీనర్‌లు సిద్ధయ్య, సిద్దలింగప్ప, సోమశేఖర, లక్ష్మిరెడ్డి, నరహరి, టౌన్ కన్వీనర్ రవిశంకర్, నాయకులు కేశవయ్య, రొద్దం నరసింహులు, వెంకటగిరి పాళ్యం శ్రీనివాసులు, గుట్టూరు నాగరాజు, పోతిరెడ్డి, హుజూర్, జావీద్, శివ శంకర్, షిఫారం శ్రీనివాసులు పాల్గొన్నారు.

పట్టణంలోని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ స్వగహంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి, పరిగి, గోరంట్ల మండలాల నుంచి పార్టీ శ్రేణులు సవితమ్మను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేసి, క్యాలెండర్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుట్టూరు సూర్యనారాయణ, మాధవనాయుడు, వెంకటరమణ, టైలర్ ఆంజనేయులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, బాబుల్ రెడ్డి, వాసుదేవరెడ్డితో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలోని ఎజిపిఎం భాస్కర్ రెడ్డి కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. భాస్కర్ రెడ్డికి వైసిపి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌లు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్‌రెడ్డి, నాయుడు పాల్గొన్నారు.

గోరంట్ల : మాజీ ఎమ్మెల్యే పార్థసారధికి టిడిపి నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. పెనుగొండలోని పార్థసారథి నివాసంలో ఆయన్ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ టిడిపి కార్యదర్శి దేవా, నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, మండల కన్వీనర్ సోమశేఖర్, జిల్లా కార్యదర్శి వేణు, మల్లాపల్లి ఫిరోజ్ బాషా, మాజీ డీలర్ వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు.

పరిటాల శ్రీరామ్‌కు శుభాకాంక్షలు

ధర్మవరం టౌన్ : అనంతపురం, వెంకటాపురంలో మాజీమంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్‌ను నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, చింతలపల్లి మహేశ్ చౌదరి, పురుషోత్తంగౌడ్, చింతత పులుసు పెద్దన్న, పరిశే సుధాకర్, భీమనేని ప్రసాద్‌నాయుడు. రాంపురం శీనా, పరానా బాబుఖాన్, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, అంబటి పనత్, చిగిచెర్ల రాఘవరెడ్డి, దేవరకొండ రామకష్ణ, మారుతిస్వామి, సంగాల బాలు, పల్లపు రవీంద్ర తాగట అనిల్, చీమల రామాంజి, కొత్తపేట అది, గడ్డం సూరి, బేల్దారి సూరి, అంకన్న, క్లస్టర్ రామాంజి, జిలాన్, ఓంకార్, వరదరాజులు ఉన్నారు.

'గోనుగుంట్ల' నివాసంలో..

ధర్మవరం టౌన్ : మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ స్వగహంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోనుగుంట్ల అభిమానుల మధ్య కేక్‌కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, కమ్మ నాగరాజచౌదరి, నారాయణ స్వామి, గొట్లూరు చంద్ర, తుంపర్తి పరమేష్, శివప్రసాద్, బోడగల గిరిధర్, రాము పొరాళ్లరహీం తదితరులు సూర్యనారాయణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



పుట్టపర్తిలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి శుభాకాంక్షలు

ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు

ధర్మవరం టౌన్ : ధర్మవరంలో ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలను ఆయా శాఖల అధికారులు జరుపుకున్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో తిప్పేనాయక్‌ను డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, సిబ్బంది కలిసి పుష్పగుచ్చాలు అందించి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వన్ టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్లో సిఐలు సుబ్రమణ్యం. రాజులకు పోలీసులు బొకేలు, పండ్లు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

బత్తలపల్లి : 2023 నూతన సంవత్సర వేడుకలను బత్తలపల్లి మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం: అర్ధరాత్రి నుంచే యువకులు బత్తలపల్లి కూడలిలో కేరింతలు కొడుతూ కలియతిరిగారు. ఆదివారం ఉదయం పలు వీధుల్లో చిన్నారులు ఉత్సాహంగా కొత్త సంవత్సర వేడుకలను నిర్వహించారు. తమ సహచరులు, నేస్తాలు, బంధువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది లింగారెడ్డిపల్లికి చేరుకుని ఎంపీపీ గుర్రం వనజాను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెనుకొండ ఎమ్మెల్యే మల్లాగుండ్ల శంకరనారాయణ, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ యుక్తేశ్వరిదేవి, పోలీస్ స్టేషన్‌లో శ్రీహర్షలతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.

హిందూపురంలో ఎమ్మెల్సీ ఇక్బాల్‌కు...

కనగానపల్లి : మండలంలో నూతన సంవత్సర వేడుకలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలలో ఘనంగా జరిగాయి. పరిటాల రవీంద్ర భవన్, టీడీపీ కార్యాలయంలో మండల కన్వనర్ యాతం పోతలయ్య కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో నాయకులు నెట్టెం వెంకటేష్, సుధాకర్ చౌదరి, బట్టా సురేష్ చౌదరి, తలారి రాజప్ప, బిల్లే భాస్కర్, కాసుమూర్తి వెంకటేష్ పాల్గొన్నారు.

'పురం'లో సందడి

హిందూపురం : పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకుల ఇళ్ల వద్ద నాయకులు, కార్యకర్తలు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ ఇక్బాల్ నివాసం వద్దకు నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న అధికారులు వెళ్లి ఆయనకు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మెప్మా మహిళలు ఎమ్మెల్సీ నివాసం వద్ద కేక్ కట్ చేశారు. పట్టణంలోని కోర్టు ఆవరణంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు జిల్లా జడ్జి శైలజ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జిలు స్పందన, రాజ్యలక్ష్మిలతోపాటు ప్రత్యేక న్యాయమూర్తి ఆనందతీర్థలకు ఆయా కోర్టుల సిబ్బంది, న్యాయ వాదులు బొకేలు, పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పెనుకొండలో బికెకు అభిమానుల శుభాకాంక్షలు

ధర్మవరంలో పరిటాల శ్రీరామ్‌కు...



ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి గజమాలతో ప్రభాకర్‌రెడ్డి సత్కారం

మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్లకు అభిమానుల శుభాకాంక్షలు

పుట్టపర్తిలో ఆర్‌జె రత్నాకర్‌కు...